RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER






ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 364 - పేజీలు : 4- వెల :3 బుధవారం 19 , జూన్ 2024

## హై లైట్స్

### నీట్ అంశంలో ఎన్టీయేని మందలించిన సుప్రీంకోర్టు



వాస్తవ తెలంగాణ - ఢిల్లీ :దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ 2024 పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నీట్ అవకతవకలపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది.పరీక్షను నిర్వహిస్తున్న ఏజెన్సీగా న్యాయంగా వ్యవహరించాలని మందలించింది. తప్పు జరిగినప్పుడు దాన్ని సరిదిద్దాలని ఎన్టీయేకి సూచించింది. ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యంగా వ్యవహరించినా దాన్ని పూర్తిగా పరిష్కరించాలని పేర్కొంది. విద్యార్థుల కష్టాన్ని మర్చిపోకూడదని వ్యాఖ్యానించింది. నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలని కేంద్రం, ఎన్టీయేకి తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.

### తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు..! పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్..!



**వాస్తవ తెలంగాణ - ఢిల్లీ :** తెలంగాణలో రాగల ఐదురోజులు పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ప్రస్తుతం సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కోస్తాంధ్రను ఆనుకొని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆవర్తనం ఉందని.. అలాగే సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది.గోవా నుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో తూర్పు-పడమర ద్రోణి బలహీనపడిందని పేర్కొంది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే పలుచోట్ల 40-50 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలుంటాయని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 22 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**

NAMASTE

# యువతకు గుడ్ న్యూస్..



ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ.. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లోని మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు భూమిపూజ చేశారు సీఎం రేవంత్.ఏటీసీలలో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. ట్రైనింగ్ ఇచ్చేందుకు 130మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల లాంగ్ టర్మ్ కోర్సుల్లో 31,200 మందికి 23 రకాల షార్ట్ టర్మ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐలలో కేవలం లక్షన్నర మం ది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో 4లక్షల మందికి శిక్షణ అందించనున్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్ట్ మొత్తం వ్యయం 2,324.21 కోట్లు. ఏటీసీలు కేవలం వేర్వేరు కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా

4

# ఎన్డీయే కూటమిలో అసంతృప్తి..

## మోదీ శిబిరంలోని నేతలు మాతో టచ్‌లో ఉన్నారు : రాహుల్ గాంధీ



వాస్తవ తెలంగాణ - ఢిల్లీ : కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ సాధించడంలో విఫలమైన మోదీ ప్రభుత్వంలోని ఎన్డీయే కూటమిలో ప్రస్తుతం అసంతృప్తి నెలకొందన్నారు. కూటమి తన మనుగడ కోసం కష్టపడుతోందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మోదీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో ఉ

4

# డిప్యూటీ సీఎంకు భద్రత పెంచిన ప్రభుత్వం



అమరావతి : జూన్ 18 (వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధిజనసేన చీఫ్ అధినేత పవన్ కల్యాణ్ భద్రతను ప్రభుత్వం పెంచింది. వై ప్లస్ సెక్యూరిటీతోపాటు ఎస్కార్ట్, బుల్లెట్ ప్రూఫ్ కారును సమకూర్చింది. పవన్ కల్యాణ్ బుధవారం గ్రామీణ, పంచాయతీ, అటవీ, సైన్స్ టెక్నలజీ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. బాధ్యతలు చేపట్టడానికి ముందే పవన్ కల్యాణ్ సచివాలయానికి చేరుకున్నారు. తన ఛాంబర్ వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్ తొలిసారిగా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సచివాలయంలో అడుగు పెట్టనున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి తరపున జనసేన అభ్యర్థిగా పిఠాపురం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన పవన్ కల్యాణ్‌కు మంత్రి పదవి వరించింది. చంద్రబాబు ప్రభుత్వంలో పవన్ ఉప ముఖ్యమంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఆయనకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖలను చంద్రబాబు అప్పగించారు. ఈ శాఖలన్నీ తన మనసుకు చాలా దగ్గరగా ఉన్నవని పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పందించారు. వాటికి పూర్తి స్థాయిలో న్యాయం చేయడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి బృహత్ బాధ్యతను అప్పగించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు. బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టనున్న పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రకటన చేస్తారో అన్న ఆసక్తి అందరిలో ఉంది. ఇప్పటికే పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే చంద్రబాబు ఐదు కీలకమైన సంతకాలు చేశారు. మంత్రులు కూడా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజునే కీలకమైన ప్రకటనలు చేస్తున్నారు. అదే కోవలో పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రకటన చేస్తారో చూడాలి.

## పోలవరం ప్రాజెక్టు విషయంలో

# జగన్ తప్పు చేశారు

- చంద్రబాబు



అమరావతి- జూన్ 18 (వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి)గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారన్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే పోలవరంపై రివర్స్ టెండరింగ్ చేపట్టారని, ఏజెన్సీతోపాటు సిబ్బందిని కూడా మార్చారన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని ఆరోపించారు. రూ.447 కోట్లతో మరమ్మతులు చేసినా డయాఫ్రమ్ వాల్ బాగవుతుందనే పరిస్థితి లేదన్నారు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుందన్నారు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారని చంద్రబాబు మండిపడ్డారు. సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు... మీడియాతో మాట్లాడారు.దూరదృష్టితో పోలవరం ముంపు ప్రాంతాలు తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఏపీలో విలీనం చేయించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2005లో వైఎస్ఆర్ ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు పనులపై 2014 నాటికి చాలా సంక్షోభంలో ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారన్నారు. పోలవరం డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని, ఆ ఎత్తును తగ్గించడానికి గత ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామన్నారు. చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జ్ అవుతోందని గుర్తుచేశారు.వరదలు వస్తే మరింత నష్టంపోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని సీఎం చంద్రబాబు తెలిపారు. కాపర్ డ్యాం పూర్తిగా నిర్మించకపోవడంతో వరద తాకిడికి డయాఫ్రం వాల్ దెబ్బతిందన్నారు. దానికి సమాంతరంగా మరొక డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే రూ.447 కోట్లు అదనపు ఖర్చు అవుతుందన్నారు. దీంతో మొత్తం వ్యయం రూ.990 కోట్లకు చేరుతుందన్నారు. రెండు కాపర్ డ్యామ్‌లకు రూ.550 కోట్లు, రూ.2 వేల కోట్లు కాపర్ డ్యాం గ్యాప్ నిర్మాణానికి ఖర్చు అవుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో 4 ఏళ్లు పడుతుందని చంద్రబాబు తెలిపారు. కాపర్ డ్యాం సీపేజీలు ఉన్నాయని, వరదలు వస్తే మరింత నష్టం జరుగుతుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం ప్రాజెక్టు చాలా నష్టం జరిగిందని ఆరోపించారు.జగన్ రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి అని సీఎం చంద్రబాబు విమర్శలు చేశారు. జగన్ క్షమించరాని నేరం చేశారన్నారు. 2014లో రాష్ట్రం కోసం తాను పడిన కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టును వేరే ఏజెన్సీని మార్చేశారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏడాదికి దాదాపుగా రూ.13,683 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిగా అస్తవ్యస్తమైందన్నారు. కాపర్ డ్యామ్ గ్యాప్‌లు నింపే సమయంలోనే కాంట్రాక్టర్‌లను మార్చేశారన్నారు. ప్రాజెక్టు గురించి ఏం తెలియకపోవడం జగన్ మూర?త్వం అని చంద్రబాబు మండిపడ్డారు. పోలవరాన్ని చిక్కుముడిలా చేశారని, ఒక్కొక్కటి పరిష్కరించుకోవాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సరిగ్గా అమలు చేయకుండా ప్రాజెక్టును మరింత సంక్లిష్టంగా మార్చారన్నారు.

# పులివెందులకు

## మాజీ సీఎం వైఎస్ జగన్.. రెండు రోజుల పాటూ పర్యటన



అమరావతి- వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కడప జిల్లా పులివెందుల పర్యటనకు వెళుతున్నారు. బుధవారం జగన్ తాడేపల్లి నుంచి బయల్దేరి పులివెందులకు చేరుకుంటారు. 19 నుంచి 21 వరకు పులివెందులలోనే ఉంటారు.. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశంకానున్నారు. ఏపీ ఎన్నిక ఫలితాలు, ఆ తర్వాత పరిణామాలపై వారితో చర్చించనున్నారు. 21 తేదీ మధ్యాహ్నం పులివెందుల నుంచి బయల్దేరి తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.మరోవైపు వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులతో జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఈ నెల 19 బదులు ఈ నెల 22న సమావేశం నిర్వహించబోతున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. వైఎస్ జగన్ శనివారం ఉదయం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలతో పాటు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరినీ ఆహ్వానించారు. వీరితోపాటు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీ చేసిన అభ్యర్థులను కూడా ఆహ్వానించారు.మరోవైపు వైఎస్ జగన్ ఇప్పటికే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు, పార్టీ ఎంపీలతో విడి విడిగా భేటీ అయ్యారు. పార్లమెంటరీ నేతగా వైవీ సుబ్బారెడ్డిని (రాజ్యసభ), లోక్‌సభలో పార్టీ నేతగా మిథున్‌రెడ్డిని ఎంపికం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని.. అధికార కూటమికి కాస్త సమయం ఇచ్చి ఆ తర్వాత పార్టీ తరఫున ప్రజా పోరాటం చేద్దామని ఎంపీలకు సూచించారు.

# వర్షాకాలంలో సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

## - అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





రామంతపూర్, జూన్ 18(వాస్తవ తెలంగాణ ): వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారులకు సూచించారు. మంగళవారం వార్డు కార్యాలయంలో జి హెచ్ ఎం సి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రామంతపూర్ లో పలు కాలనీలలో రోడ్డు మరమ్మతులు , త్రాగే నీటి సంబంధించి , వర్షపు నీటి సమస్య, డ్రైనేజీ సమస్య తదితర సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. సమీక్ష సమావేశంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జిఎం రజనీకాంత్ రెడ్డి, ఏ. ఈ. పల్లె రవీంద్ర, మేనేజర్ కిషన్, ఏఈ శ్వేతా శ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ పలు కాలనీలలో రోడ్లపైన డ్రైనేజీకి సంబంధించి మ్యానువల్స్ పైన కవర్లు లేని చోట కవర్లు వేయాలని, రోడ్లు తవ్విన చోట వెంటనే వాటిని మరమ్మతు చేసి మూసివేయాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు పాల్గొన్నారు.

# మెట్రోలో స్థానికులకు 30 శాతం జాబ్ లు కేటాయించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి





ఉప్పల్, జూన్ 18( వాస్తవ తెలంగాణ ):మెట్రో ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం బేగం పేట లోని మెట్రో భవన్ లో మెట్రో ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డి ని కలిసి సత్కరించారు. ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న పలు పలు సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా లోకల్ ఎమ్మెల్యే గా మెట్రో జాబ్స్ లో 30 శాతం లోకల్ వాళ్ళకే ఇవ్వాలని కోరడం జరిగింది. స్థానికులకు 30 శాతం కేటాయిస్తే నిరుద్యోగ సమస్య కొంతమేరకైనా తీరుతుందని వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎండీ తప్పకుండా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కుషాయిగూడ, జూన్ 18( వాస్తవ తెలంగాణ ):మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మన బడి కార్యాలయంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో సమస్త జీవరాసులు ఒకదానిపై మరొకటి ఆధారపడి పర్యావరణాన్ని కలుషితం చేయడాన్ని ఆపివేద్దాం. మన అందరికీ ఇల్లు లాంటి భూమాతను చాలా ఆరోగ్యకరంగా, ఆకు పచ్చగా ఉంచేందుకు కృషి చేద్దామని, రానున్న రోజుల్లో పర్యావరణ మార్పులు, కాలుష్య భూతమే ప్రపంచ మానవాళికి పెను సవాలుగా మారబోతుందని ఆ ప్రమాదాన్ని గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సూచించారు. పచ్చదనాన్ని కాపాడటంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం కూడా అంతే ముఖ్యం అని ఆరోగ్యకరమైన వాతావరణంలో మనం నివసించటంతో పాటు రానున్న తరాలకు ఈ భూమిని, పర్యావరణ సమతుల్యతను అంతే ఆరోగ్యంగా అందించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి , ఉపాధ్యాయులు ,విద్యార్థులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణ దాస్ జన్మదిన వేడుకలు





రామంతపూర్, జూన్ 18( వాస్తవ తెలంగాణ ):భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం రామంతపూర్ జాయింట్ సెక్రెటరీ, కామాక్షి పురం కాలనీ ప్రధాన కార్యదర్శి, పలు పదవుల పైన ఎనలేని సేవలు, ఇటు పార్టీలో కానీ, అటు కాలనీ ప్రజల అవసరాలను తీర్చడంలో గాని, కుల సంఘంలో గాని ఎనలేని సేవలు అందిస్తున్నటువంటి మిత్రుడు వులుగొండ నారాయణ దాసు జన్మదినం సందర్భంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవ సాని బాలచందర్ ఆధ్వర్యంలో జరిగినటువంటి ప్రత్యేక సమావేశ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి వులు గొండ నారాయణ దాసు ని ఘనంగా శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, రేవు నరసింహ కురుమ, సంకూరి కుమారస్వామి, మరియు రామంతపూర్, చిలుక నగర్, నాచారం, మల్లాపూర్ తదితర డివిజన్ల యొక్క బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రములో జాతీయ నులిపురుగుల నిర్మూలించే అవగాహనా మీటింగ్




వాస్తవ తెలంగాణ న్యూస్ మంచిర్యాల జిల్లా : జాతీయ నులిపురుగులను నిర్మూలించడానికి జిల్లా కేంద్రములోని మున్సిపల్ కార్యాలయ ఆవరణ, మెప్మా మీటింగ్ హాలులో వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సూపర్ వైజర్లు హాజరు కాగా, ఈ అవగాహనా మీటింగ్ లో పాత మంచిర్యాల వైద్య అధికారి, శివ ప్రతాప్, రాజీవ్ నగర్ వైద్య అధికారి అశోక్ కుమార్, మరియు హెల్త్ ఎడ్యుకేటర్. అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, దీక్షిత రాణి ల ఆధ్వర్యంలో ఈ అవగాహనా మీటింగ్ నిర్వహించారు. డాక్టర్ శివ ప్రతాప్ మాట్లాడుతూ జాతీయ నట్టల నివారణ కార్యక్రమాన్ని ఈ నెల 20వ తారీకు జిల్లాలోని అన్ని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో “”ఆల్బెండజల్ మాత్రలు””” ఉచితముగా పంపిణీ చేయడం జరుగుతుందని, మన జిల్లాలోని ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సూపర్వైజర్లు, విధిగా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క అమ్మాయికి అబ్బాయిలకు అందించాలని, రెండు సంవత్సరాల లోపు పిల్లలకి అరమాత్ర, రెండు సంవత్సరాల నుండి పది సంవత్సరాలలోపు పిల్లలకి ఒక్కటి పూర్తి మాత్ర, నీటిలో వేసి కరిగించి తాగిపించాలని, పెద్దవారు చప్పరించి గాని నమిలి గాని తినవచ్చని, ఈ మాత్రం వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఈ మాత్రలతో నులి పురుగులు (నట్టల) నివారణ నిర్మూలించవచ్చని, ఈనెల 20న ఈ మాత్రలు అందని వారికి ఇదే నెల 27 రోజున “”మ్యాప్ అఫ్ డే”” కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి అందజేయవలసి ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ప్రతాప్ అందరినీ కోరారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి ప్రకృతిని కాపాడాలి. డి.అంజయ్య విశ్రాంత





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా. సదాశివపేట మండల%శీ%బడిబాట కార్యక్రమంలో భాగంగా 5వ రోజు నందికంది ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య పాల్గొని విద్యార్థులచే మొక్కలు నాటించారు. పాఠశాల ఆవరణలో 2016 నుండి ఇప్పటివరకు 300 మొక్కలు పెంచి పాఠశాల భవనం కానరాకుండా చెట్లు పెరిగాయి. మానవులు, పక్షులు, జంతువులు జీవించాలంటే ఆక్సిజన్ కావాలి ఆక్సిజన్ కావాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి అని ఆయన తెలిపారు. మొక్కల వల్ల మాత్రమే మానవులు జంతువులు, పక్షులు అన్ని జీవించి ఉంటారు. కనీసం ప్రతి విద్యార్థి ప్రతి సంవత్సరం , మొక్కలు నాటి వాటిని రక్షించాలని మండల డి అంజయ్య తెలిపారు ప్రకృతిలో కనీసం 33 శాతం అడవులు ఉంటేనే వాతావరణ కాలుష్యం లేకుండా సరియైన సమయానికి వర్షాలు కురుస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం నందికంది గ్రామ పంచాయ,? కార్యదర్శి రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు. పాల్గొన్నారు.

# ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానో ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించాలని వినతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: కొత్తవారికి ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా అవకాశం కల్పించాలని కోరుతూ టి పి టి ఎఫ్, ఆధ్వర్యంలో డీఈఓ వెంకటేశ్వర్లకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. గతంలో రెండుసార్లు నాట్ విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు ఈసారి అవకాశం కల్పించాలని కోరారు. రెండు మూడుసార్లు కూడా మేము వినతి పత్రాలు సమర్పించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు కోరారు. ఇప్పుడు ఉన్నటువంటి పదోన్నతులు బదిలీలపై అవకాశాలకు ఉన్నప్పుడు అవకాశం కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీ గురు గంగాధర.వేదాగమ.పాఠశాలలో ప్రవేశాలకు ఇంటర్వ్యూలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో తంగడపల్లి లోని శ్రీ గురు గంగాధర వేదాగమ పాఠశాలలో 2024-25 సంవత్సరం నకు జంగం విద్యార్థులకు ప్రవేశ కొరకు ఈ నెల 25 న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మహంతయ్య స్వామి పేర్కొన్నారు వీరశైవ జంగం కుటుంబాలకు విద్యార్థులకు ప్రవేశ కొరకు మౌఖిక వ్రత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పాఠశాల నిర్వహకులు తెలియ చేశారు తెలుగు భాషలో స్పష్టంగా రాయగలిగిన వారైయుండాలి స్పష్టమైన ఉచ్చారణ కలిగి వేద విద్యను నేర్చుకొనుటకు ఆసక్తిగల విద్యార్థులు ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థి హరిత గలవారు 12 సంవత్సరాల నుండి 15 సం.ములు వయసు కలవారై యు%శీ%డాలి పూర్తి వివరాలకు 9618071015. 99635401869177360118. 9392385900 తెలుపబడిన ఫోన్ నెంబర్లు సంప్రదించగలరు

## నిజాంపూరు(కె )పాఠశాల ఆవరణలో
# మొక్కను నాటిన ఎం.ఇ.ఓ శంకర్

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో నిజాంపూర్ గ్రామంలో






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటారు. నిజాంపూర్(కె) ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. శంకర్ పాల్గొన్నారు. మండల విద్యాధికారిని మొక్కలు నాటడానికి విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. ఎం.ఇ.ఒ శంకర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటాలని, నాటిన ప్రతి మొక్కని జాగ్రత్తగా పెంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమించాలని తద్వారా ప్రకృతిని కాపాడాలని అన్నారు. మంచిగా చదివి గొప్పవారిగా పేరు తెచ్చుకొని అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. పాఠశాల ఆవరణలో పెంచిన మొక్కలను చూసి పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను ఎం.ఇ.ఓ శంకర్ అభినందించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. తదనంతరం మండల ప్రాథమిక పాఠశాల-నిజాంపూర్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -నిజాంపూర్ పాఠశాలను కూడా సందర్శించారు. మండల ప్రాథమిక పాఠశాల -నిజాంపూర్ లో విద్యార్థులకు టి.ఎల్.ఎమ్ ఉపయోగించి బాగా బోధిస్తూన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎం.ఇ.వో శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, రాజశ్రీ,మురార్జి, శివకుమార్, ఉపాధ్యాయులు, రామకృష్ణ,సిఆర్పిలు నగేష్,రాజేశ్వర్, అంగన్వాడీ టీచర్ సువర్ణ,ఆయా రుక్మిణి,సుగుణమ్మ, విద్యార్థులు,పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణంలోని ఓపెన్ పార్కులను
# పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

వాస్తవ తెలంగాణ -సంగారెడ్డి పట్టణం:సంగారెడ్డి పట్టణంలో ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఒపెన్ జిమ్లా నిర్వహణను అధికారులు గాలికి వదిలేశారు. దీంతో ఉదయం పూట వ్యాయామం వాకింగ్ చేసేందుకు వచ్చిన వారికి అసౌకర్యం తప్పడం లేదు, సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్ లో ఏర్పాటు చేసిన వ్యాయామ వస్తువులు దెబ్బతిని మూలకు పడ్డాయి వాటికి మనమత్తులు చేయవలసిన అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే సాయి నగర్ కాలనీలో హనుమాన్ టెంపుల్ పక్కనే జిమ్ పార్క్ ఉన్నది, రోజు సాయంత్రం వందమంది దాకా వ్యాయామం వాకింగ్ చేస్తారు వ్యాయామం చేసేందుకు ఈ పరికరాలు పనికిరాకుండా పోయాయి వాటిని కూడా పట్టించుకునే నాధుడే లేరు. విద్యానగర్ లో కూడా జిమ్ము పార్క్ ఉన్నాయి సంగారెడ్డి మొత్తం మీద ఉన్నటువంటి పార్కులను అన్ని అస్తవ్యస్తంగా ఉన్నాయి కాబట్టి అధికారులు పట్టించుకోని వాటిని మరమ్మతులు చేయించి ప్రచారం ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఒప్పందములను యధావిధిగా చేర్చాలని ప్రజలు తెలుపుతున్నారు పట్టణవాసులకు ముఖ్యంగా అందుబాటులో ఉంటుందని పట్టణ ప్రజలు తెలిపారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలవగానే పనులను వేగవంతం చేసిన
# పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు.

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావు గారు ప్రస్తుత తరుణంలో తన పరిధిలో ఉన్నటువంటి నూతన పనులను శ్రీకారం చుట్టారు. ఇలాంటి అప్పుడు పిల్లను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరికతో ఆయన మెట్రో రైలు. మియాపూర్ నుండి పటాన్చెరు, సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలని సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులతో కలిసి మెట్రో రైల్ ఎండి గారికి వినతి పత్రం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు అనంతరం ఎండి గారు గ్రౌండ్ రిపోర్టర్ వెంటనే తెప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి కారణం అయినా
# అధికారులపై చర్య తీసుకోవాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన విద్యార్థులు, నీటి పరీక్ష పేపర్ లీకేజీ కారకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ నందు మంగళవారం నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ నీటి పరీక్షల్లో రేస్ మార్కులు రద్దు చేయాలని కోరారు దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి తప్పులలో లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడబోతున్నారని రాజేష్ తెలిపారు. నీటి పరీక్ష జరిగి ఎన్ని రోజులైనా రిజల్ట్ వచ్చిన 720 కి 720 మార్కులు ఎలా వస్తాయని ఆయన మండిపడ్డారు మైనస్ మార్కులతో ఉన్నటువంటి ఎగ్జామ్ సరాసరి మార్కులు ఎలా వసాయని ప్రశ్నించారు లక్షల మంది విద్యార్థులు జీవితాలతో ఆడుకోవడం సరైన పద్ధతి కాదని విద్యార్థుల జీవితాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రవి, కిరణ్, సాయి విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలో చేరిన కార్యకర్తలు మల్లేష్,చంద్రశేఖర్ లను అభినందించిన: ఎంపీ రఘునందన్ రావు



తూప్రాన్ - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కార్యకర్త నాయకులు కృషి చేయాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలిపారు కాళ్ళకల్లో వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు నాయకులు బిజెపిలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు కార్యకర్తలకు నాయకులకు ఏ రాత్రి ఏ ఆపద వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు వార్డు స్థాయి నుండి గ్రామ%శీ% మండలము స్థాయిలలో అన్ని కమిటీలను పూర్తి చేయాలని ఆయన సూచించారు వచ్చే అవకాశాలు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చూపించాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన చంద్ర శేఖర్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో, బీజేపీ లో సుమారు100 మంది యువకులు,వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు గ్రామస్తులు బీజేపీ లో చేరారు ఈ కార్యక్రమంలో కుచారం మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ చారి, జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, కుమ్మరినాగరాజ్, .కృష్ణ. కొత్తూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## క్రిస్టియన్ మిషనరి స్కూల్ ముసుగులో విద్యా దోపిడికి పాల్పడుచున్నా సెక్రడ్ హార్డ్ హైస్కూల్ సింగరేణి సంస్థ సెక్రెడ్ హార్ట్ హైస్కూల్కు ఇచ్చిన లీజును

ఉపసంహరించుకొని ఇదే స్థలములో ఈ ప్రాంత విద్యార్థులకు సింగరేణి పాఠశాల ద్వారా విద్యను అందించాలని యం.ఆర్.పి.యస్. విజ్ఞప్తి



రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కార్మిక, కార్మికేతరుల పిల్లలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలని కోట్లాది రూపాయలు విలువ చేస్తే స్థలమును అతి తక్కువ ధరకే సింగరేణి యాజమాన్యం క్రిస్టియన్ మిషనరీ స్కూల్ స్థాపనకు స్థలంను లీజు పద్దతిన అందిస్తే క్రిస్టియన్ మిషనరీ సంస్థ వారు స్కూల్ ఏర్పాటు చేసి, కొన్ని సంవత్సరాల నుండి విద్యను అందిస్తూ వస్తున్నారు. అప్పటి నుండి నేటి వరకు ఎన్నడూ లేని విధంగా కొన్ని సంవత్సరాల నుండి ఈ క్రిస్టియన్ మిషనరీ స్కూల్ అయినా సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా అసలు ప్రభుత్వ నిబంధనలు మాకు వర్తించేవనే విధంగా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రతి విద్యా సంవత్సరం ఉన్న ఫీజులకు అదనంగా 20% నుండి 40% వరకు ఫీజులను పెంచుతూ వస్తున్నారు. ఈ యొక్క పాఠశాలలో ఎలాంటి తల్లిదండ్రుల కమిటీని వేకుండా కమిటీని సంప్రదించకుండానే తమ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలను నిలువునా ఆర్థిక దోపిడికి పాల్పడుచున్నారు. ఇదేమిటని స్కూల్ నిర్వహకులను, ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే ఫీజు చెల్లించే స్తోమత ఉంటేని పిల్లలను చదివించండి లేదంటే ఈ పాఠశాలకు పంపించకండి అంటూ బెదిరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు 25% సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యను మరియు ఫీజులో రాయితీ, ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ నిబంధనలు ఈ సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ పిట్టించుకోవడం లేదు. దీనితో తోడు ఈ యొక్క పాఠశాల యాజమాన్యం గోదావరిఖనిలో బుక్ షాప్ నిర్వాహకులతో కమీషన్ కోసం కుమ్మకై సెక్రెహార్ట్ హైస్కూల్ లో చదివే పిల్లలు అందరూ పాఠశాల యాజమాన్యం సూచించిన బుక్ షాపులలోనే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, పెన్స్,పెన్సిల్ అన్నింటిని కొనాలను కండీషన్లు పెడుతున్నారు. అలాగే బూట్లు, సాక్షులు, టై బెల్ట్, బ్యాడ్జి మా పాఠశాలలోనే కొనుగోలుచేయాలని తల్లిదండ్రుల ను వేధింపులకు గురి చేస్తున్నారు. ఉన్న ఫీజులకు అదనంగా 20%-40% వరకు ఫీజులను విపరీతంగా పెంచి, బలవంతపు వసూళ్ళకు క్రిస్టియన్ మిషనరీ స్కూల్ ముసుగులో భారీ విద్యా దోపిడికి పాల్పడుచున్నారు. మతం పేరిట సామాన్య, మధ్యతరగతి 'నిరుపేద పిల్లలకు మిషనరి స్కూల్స్ ను ఏర్పాటు చేసి నామ మాత్రపు ఫీజులు తీసుకోవాలనే నియమాలను అతిక్రమించి కార్పోరేట్ స్థాయిలో ఫీజుల వసూళ్ళు చేసి అక్రమాలకు విద్యా దోపిడికి పాల్పడుతున్న గోదావరిఖనిలోని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరుపున పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అలాగే అధికారుల వద్ద మిషనరీ స్కూల్స్ సేవా ద్వారా పిల్లలకు విద్య ద్వారా సేవా చేస్తున్నాము అంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఈ సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ లీజును సింగరేణి సంస్థ ఉపసంహరించుకోవాలని, ఇదే స్థలములో భవనములోనే సింగరేణి సంస్థ వారు ఈ ప్రాంత పిల్లలకు సింగరేణి పాఠశాలను ఏర్పాటు చేసి తక్కువ ఫీజుతో విద్యను అందించాలని సింగరేణి యాజమాన్యమును ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నాను.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ




-జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు
-హర్షం వ్యక్తం చేసిన సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

సంగారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకు సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. 2024%-%25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్ స్కూళ్లల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల యజమాన్యాలకు సూచించారు. డీఈఓ ఆదేశాలు జారీ చేయడం పట్ల సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎస్.డబ్ల్యుజెఎ) అధ్యక్షులు ఎం.సాయినాథ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉప అధ్యక్షులు ఎర్ర వీరేందర్ గౌడ్, సలహాదారులు సునీల్, వసంత్ కుమార్, ట్రెజరర్ నాగభూషణం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులో విద్యాధికారి ఇచ్చిన సర్కులర్ తో పాటు మీ యొక్క అక్రిడేషన్ కార్డు జతపరిచి మీ యొక్క పిల్లల చదువుతున్న స్కూల్లో సమర్పించ వలసిందిగా సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# కూరగాయల ధరలకు మళ్లీ రెక్కలు

## మూత మోగుతున్న టమాట, ఉల్లి ధరలు

తూప్రాన్ - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : కూరగాయలధరలకు రెక్కలు వచ్చాయి అరకురా సంపాదనతో బతుకు బండి లాగుతున్న సామాన్యులు కూరగాయలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. తూప్రాన్, మనోహరాబాద్, వెల్దుర్తి, మాసాయిపేట్, పట్టణ, గ్రామాలలో టమాట, ఉల్లి ధరలు మళ్ళీ ఆకాశాన్న%శీ%టాయి. వంటకు ప్రధానమైన టమాటా ఉల్లి ధరలు పెరగడంతో గృహిణులు ఆందోళన గురవుతున్నారు, గత నాలుగైదు రోజుల నుంచిటమాటా ,ఉల్లి ధరలు భారీగా పెరిగాయి టమాట ఉన్నట్టుండి 80 నుంచి 100 రూపాయలు పలుకుతుంది సెకండ్ క్వాలిటీ టమాట కిలో 80 నుంచి 70 రూపాయలు పలుకుతుంది హైూల్సేల్ మార్కెట్లలో 120 వరకు టమాటాలు విక్రయిస్తున్నారు, ఇక కేజీ ఉల్లిపాయ ధర 50 పైనే పలుకుతుంది కొన్ని ప్రాంతాల్లో 60 కిలో విక్రయిస్తున్నారు , టమాట, ఉల్లిపాయ ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు కూరగాయలను కొనాలంటే భయపడుతున్నారు...



## కలం యోధుడు రామోజీరావుకు జర్నలిస్ట్ లు ఘన నివాళులు



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: రామోజీరావు పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని సంగారెడ్డి జిల్లా ఉమ్మడి జిన్నారం మండలం జర్నలిస్టులు అన్నారు రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆనంద్ చారి రవీందర్ మాట్లాడుతూ చెరుకూరి రామోజీరావు పాత్రికా రంగంలో కొత్త అధ్యాయాన్ని సృష్టించారని కొనియాడారు వ్యాపారవేత్తగా మీడియా వ్యవస్థాపకుడిగా చలనచిత్రం నిర్మాతగా ఆయన సేవలు అనిర్వచనీయమన్నారు . ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీధర్ చారి ,మహేందర్ గౌడ్, కృష్ణ, బుక్క శ్రీనివాస్ ,యాదగిరి ,సురేష్ గౌడ్ ,ప్రదీప్, వీరేశం గౌడ్ ,మహేష్ గౌడ్, సత్యం, రవి, నాగభూషణం శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి జిన్నారం మండలం జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రచయిత్రి అరుంధతి రాయి పై పెట్టిన
# కేసులు ఎత్తివేయాలి



ఖమ్మం– వాస్తవ తెలంగాణ : ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయిపై బీజేపీ మోడీ ప్రభుత్వం బనాయించిన క్రూర చట్టం ఉప కేసును తక్షణమే ఉపసంహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల నాడు ఆమె మీద బనాయించిన తప్పుడు కేసును తిరగతోడి ఇటువంటి విచారణ లేకుండాఆమెను పౌర సమాజం నుండి నిర్బంధంలోకి నీటి వేయడానికి పాలకులు కుట్ర పన్నుతున్నారని ఆయన విమర్శించారు. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు ఉన్న రచయిత్రి అరుంధతి రాయ్ ని భయభ్రాంతులకు, నిర్బంధాలకు గురి చేసి మానసికంగా వేధించి ఇబ్బందులకు గురి చేస్తే పౌర సమాజంఉద్యమాలతో ఆమెను రక్షించుకుంటుందని ఆయన అన్నారు. ఢిల్లీలో రాజకీయ ఖైదీల పక్షాన పని చేసే కమిటీ 2010లో ఏర్పాటు చేసిన ఒక సెమినార్లో ప్రసంగించటమే నేరంగా భావించి, ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఆదేశాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేయటం కుట్ర పూరితమైనదని ఆయన విమర్శించారు. ప్రజా ఉద్యమకారుల పైన పౌర హక్కుల సంఘాల నాయకుల పైన మైనారిటీలు దళితులపై ఆదివాసులపై కుట్రపూరితంగా మోడీ ప్రభుత్వం ఉపా కేసులు బనాయించి జైల్లో నిర్బంధిస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఫాసిస్ట్ ధోరణులు ప్రమాదంగా మారినాయనడానికి ఇదొక ఉదాహరణఅని ఆయన అన్నారు. అరుంధతిరాయ్ ఒక బలమైన అసమ్మతి గొంతు, ప్రజాపక్షపాతి, పీడీతవర్గాల పక్షాన ధైర్యంగా మాట్లాడుతుందన్నారు. తక్షణమే అరుంధతిరాయ్, కాశ్మీర్ మాజీ ప్రొఫెసర్ షేక్ షౌ కత్ హుస్సేన్ పై, ప్రజాఉద్యమకారులపై పెట్టిన తదితర అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గోకినేపల్లి వెంకటేశ్వరరావుకార్యదర్శిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ.

# మోదీ శిబిరంలోని నేతలు
## మాతో టచ్‌లో ఉన్నారు : రాహుల్ గాంధీ



న్నారంటూ బాంబు పేల్చారు. యూకే ఫైనాన్షియల్ టైమ్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ శిబిరంలోని కొందరు నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. ప్రస్తుతం కూటమి మనుగడ కోసం కష్టపడుతోంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూలదోయెచ్చు' అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సారి ఇతరులపై ఆధారపడిన విషయం తెలిసిందే. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. ఇటీవలే వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది. ఇదే సమయంలో ఇండియా కూటమి పార్టీలకు 230కి పైగా సీట్లు రావడం మోదీ దూకుడుకు అడ్డుకట్ట పడినట్లైంది. ఇక చేసేదేమీ లేక కూటమి నేతల మద్దతుతోనే మోదీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## శ్రీ దత్తాత్రేయ మందిరం మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న
### - జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ షెట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ లో గల శ్రీ దత్తాత్రేయ మందిరం మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ వారికి ఆలయాకమిటి సభ్యులు పూర్ణ హుతితో స్వాగతం సుస్వాగతం పలికారు. అనంతరం ఎంపీ సురేష్ షెట్కార్, యువనేత సాగర్ షెట్కార్, దత్తాత్రేయని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దాతగిరి అవధుత్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో హనుమద్లు శేట్, కాశినాథ్ పటేల్, నారాయణాఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బియస్ వీర్ శెట్టి, బుషి రెడ్డి, శివ కుమార్ , శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోలాట బృందానికి ఆర్థిక సాయం ఎంపీపీ శ్రీనివాస్



కూసుమంచి– వాస్తవ తెలంగాణ : గొరిల్ల పాడుతండ గ్రామంలోని కోలాటం బృందానికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కూసుమంచి మండల ఎంపిపి భానోత్ శ్రీనివాస్ నాయక్ గారు ఎంపీపీ గారు మాట్లాడుతూ బంజారా బిడ్డలు ప్రతి ఒక్కరు విద్యారంగంలో, గాని క్రీడా రంగంలో, కళా రంగంలో గాని అన్ని విధాలుగా ముందంజలో ఉండాలని. విద్యారంగంలో గాని క్రీడారంగంలో గాని ఉన్నత శిఖరాలకు వెళ్లే ప్రతి పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా ఎప్పటికీ ముందంజలో ఉంటానని చెప్పడం

## గృహ నిర్మాణ శాఖ మంత్రి పర్యటన జయప్రదం చేయండి

వాస్తవ తెలంగాణ సుమంచి : రేపు కూసుమంచి మండలం లో జరిగే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి పర్యటనను జయప్రదం చేయండి. రేపు అనగాది. 19-06-2024 బుధవారం రోజున పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా కూసుమంచి మండలంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు జీళ్లచెరువు, కేశవాపురం , చేగోమ్మ , ముత్యాలగూడెం ,పోచారం ,కిష్టాపురం,పాలేరు, ఎర్రగడ్డతండా, నర్సింలగూడెం, సంధ్యాతండా, లాల్ సింగ్ తండా , గైగోళ్లపల్లి , చౌటపల్లి, బోడియతండా లలో పర్యటించి నేరుగా కూసుమంచి నుంచి ఖమ్మం లోని వారి నివాసానికి చేరుకుంటారు కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు మహిళా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క పర్యటనను విజయవంతం చేయగలరని కోరుకుంటూన్నాము జర్పుల శ్రీనివాస్ నాయక్ లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేరు నియోజకవర్గం.



## ధ్యాన జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమానికి బయలుదేరిన
## -నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ క్షేత్ర ధ్యానులు



ఆర్మూర్ జూన్ 18 (వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి) ధ్యాన భాగ్యనగర్ ట్రస్టు ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏడు రోజులపాటు జరిగే పత్రీజీ ధ్యాన జ్ఞాన మహా యజ్ఞంకార్యక్రమానికి నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహ శక్తి క్షేత్రం ఆర్మూర్ నుండి 60 మంది ధ్యానులు బస్సులో బయలుదేరి వెళ్ళినారు. పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ధ్యాన బంధువులు అందరూ తరలి వెళ్లడం ఎంతో ఆనందంగా ఉందని ధ్యాన బంధువులందరూ ఆనందాన్ని వెలిబుచ్చారు. ధ్యాన జ్ఞాన మహా యజ్ఞానికి తరలిన వారిలో పిఎస్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, కోశాధికారి శ్రీ సుఖాల లక్ష్మణ్, పిరమిడ్ మాస్టర్లు డీకొండ శ్రీనివాస్, గురడి దేవిదాస్, వెల్మల్ భూమన్న, ఆర్మూర్ రమేష్, వెల్మల్ కిషన్, హేమంత్ కుమార్,నందిపేట్ మునీమ్, 60 మంది ధ్యాన బంధువులు తరలి వెళ్లారు.

# సీనియర్ జర్నలిస్ట్ మరణం తీరని లోటు



-టియుడబ్ల్యూజే, ఐజేయు నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్

వాస్తవ తెలంగాణ –ఆర్మూర్ : ఆర్మూర్ మున్సిపల్ కేంద్రంలో ని సీనియర్ జర్నలిస్ట్. గోసి కొండ అశోక్ తెల్లవారుజామున గుండెపోటుతో (55) మరణించడం తీవ్ర బాధాకరం అని టి యు డబ్ల్యూ జే, ఐ జే యు. నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ విచారం వ్యక్తం చేస్తూ ఆయన పార్థివ దేహానికి, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ తరఫున, ఆర్మూర్ జర్నలిస్టుల పక్షాన పూల దండ వేసి నివాళులర్పించి, అంతక్రియలో పాల్గొన్నారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని ప్రార్థించాడు.. మృతునికి భార్య. ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డికి జానారెడ్డి సన్మానం
## ఆర్ఆర్ఆర్ కు మాజీ మంత్రి జానా రెడ్డి సన్మానం

కూసుమంచి వాస్తవ తెలంగాణ : సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన రామసహాయం రఘురాం రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో మొదటి అత్యధిక మెజారిటీ తన కుమారుడు రఘువీర్ రెడ్డి కి రాగా, రెండో అత్యధిక మెజారిటీ ఆర్ఆర్ఆర్ కి రావడం గర్వించదగిన విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కుటుంబం ఆర్ఆర్ఆర్ కుటుంబం అని జానారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ , జానా రెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ – కాప్రా : కుషాయిగూడ బస్ డిపో వద్ద ప్రపంచం మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహానుభావుడు జన్మించిన మంగళవారం నిర్వహించుకునే పూలమాల కార్యక్రమం నేడు 338 వ వారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సికింద్రాబాద్ రీజినల్ డిప్యూటీ ఆర్ ఎం శ్రీ భీమ్ రెడ్డి భాస్కరరావు చేతుల మీదుగా నిర్వహించి ఆ మహానుభావునికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్ ఎం.ఎఫ్ వెంకటేష్, అసిస్టెంట్ మేనేజర్ రజిత వెల్ఫేర్ సభ్యులు నరసింహారావు సుధా అదే విధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కళాబృందం సభ్యులు గోపి యాదగిరి మిగతా సభ్యులు కుషాయిగూడ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో సెక్రటరీ ఏ పండరి మరియు ప్రెసిడెంట్ చక్రమోహన్ మిగతా కమిటీ సభ్యులు అసోసియేషన్ అడ్వైజర్ సంజీవరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఆర్ ఎం: భీం రెడ్డి





వాస్తవ తెలంగాణ – రిపోర్టర్ కాప్రా : కుషాయిగూడ డిపోలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ రీజినల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించారు డిప్యూటీ ఆర్ ఎం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరిపై సుఖసంతోషాలుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ రీజియన్ డిప్యూటీ మేనేజర్ భీం రెడ్డి డిప్యూటీ ఆర్ ఎం ఎం సురేష్ చౌహన్ పిఓ భాస్కర్ రెడ్డి మేనేజర్ చంద్రకాంత్ అసిస్టెంట్ మేనేజర్ రజిత ఉద్యోగులు పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమి గెలుపులో బిజెపి కార్యకర్తల కృషి అభినందనీయం

-పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

-బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు



గూడూరు, వాస్తవ తెలంగాణ : గూడూరు నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు అర్బన్ మండలంలో ఎన్డీఏ కూటమి గెలుపులో బిజెపి కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం గూడు రెండో పట్టణం నరసింగరావుపేటలోని బిజెపి అర్బన్ మండల పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి తిరుపతి లోక సభ బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు గెలుపుకు అందరం కష్టపడి పని చేశామని తెలిపారు. పట్టణంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తి కన్న తిరుపతి బిజెపి అభ్యర్థి వరప్రసాద్ రావు 99 ఓట్ల అతి స్వల్ప తేడా తో వెనకబడ్డమన్నారు. ఏదేమైనా బిజెపి బలోపేతానికి సమర్థవంతంగా కృషి చేయాలన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు మున్సిపాలిటీలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకునే లా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపియువ నాయకులు కే దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు.. జీవి నాయుడు, బల్లి ప్రభాకర్ రావు, డాక్టర్ మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు... గుంజి శ్రీనివాసరావు, వీరి బోయిన వెంకటేష్ యాదవ్, ఓ బి సి అధ్యక్షులు.. కటికాల సురేష్, ప్రధాన కార్యదర్శులు.. నాగం హరికృష్ణ, శివ, పట్టణ కార్యదర్శులు... నీలి ధనుంజయ, గుంజి ప్రేమ సుందర్, చిట్టి, పట్టణ బిజెపి నాయకులు.. తూపిల్ రమేష్, అట్ల దిలీప్, మహిళా నాయకులు గుంజి భవాని, తూపిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం





శంకర్‌పల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పూజలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. చైర్మన్ మాట్లాడుతూ స్వామివారి దయతో పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని చైర్మన్ కోరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం విఠలేశ్వర ఆలయం నుండి అయ్యప్ప స్వామి టెంపుల్ వరకి స్వామివారి ఊరేగింపు చేశారు ఊరేగింపు కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే పాల్గొన్నారు. కార్యక్రమంలో శంకర్పల్లి అయ్యప్ప సేవాసమితి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పనులు వెంటనే నిలిపివేయాలి



శంకర్పల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్‌బీ మహాలింగాపురం గ్రామానికి చెందిన చెత్త డంపింగ్ యార్డ్ ను బయన్న గూడ గ్రామ పరిధిలో నిర్మించడం పట్ల పనులు నిలిపివేయాలని గ్రామస్తులు శంకరపల్లిమండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలింగాపురం గ్రామానికి చెందిన చెత్త డంపింగ్ యార్డ్ ను బయనగూడ గ్రామ పరిధిలో చెత్త వేయడం పట్ల మూడు సంవత్సరాల క్రితం నిలిపి వేశామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా అదే స్థలంలోమళ్ళీ తిరిగి డంపింగ్ యార్డ్ నిర్మాణానికి పూనుకోవడం పట్ల అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ పక్కనే బయన్న గూడ గ్రామస్తుల ఆరాధ్య దైవమైన బయన్న దేవాలయం ఉన్నందున డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కొత్తపల్లిలో ఆల్ఫాజోలం డ్రక్స్ స్వాధీనం చేసిన యాంటీ నార్కోటిక్స్ పోలీసులు

నిషేధిత ఆల్ఫాజోలం డ్రక్స్ తయారీ కేంద్రంపై తెలంగాణ యాంటీ నార్కో టిక్స్ సంగారెడ్డి పోలీసులు సంయుక్తంగా దాడులుసుమారు కోటి రూపాయల విలువగల 2.6 కిలోల ఆల్ఫాజూలం 30 కేజీల ఆల్ఫాజోలం ముడి పదార్థాలు సీజ్ వివరాలువెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్






గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ :న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న కోళ్ల ఫారం సర్వే నెంబర్ 174/28 లీజుకు తీసుకొని అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిండితులు గోసుకొండ అంజిరెడ్డి ,ప్రభాకర్ గౌడ్, సాయి, కుమార్ గౌడ్ క్యాసారం రాకేష్ , అనే నలుగురు వ్యక్తులు కలిసి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలన్న దురాశతో గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 174/28లో నిషేధిత అల్ఫాజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేసుకొనిసుమారు కోటి రూపాయల విలువ గల ఆల్ఫాజోలం 30 కేజీల ముడి పదార్థాలను తెలంగాణ యాంటీ నార్కిటిక్ బ్యూరో మరియు సంగారెడ్డి జిల్లా పోలీసు సంయుక్తంగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు చెన్నూరి రూపేష్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. 40 లక్షల విలువ చేసే 2.6 కేజీల ఆల్ఫాజోలం ముప్పై కేజీల ముడిపర్థలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఆల్ఫాజూలం కల్లు కలుపుతారని ఇది చాలా స్లో పాయిజన్ గా పనిచేస్తుందని మీరు తయారు చేసిన ఆల్ఫాజోలం కల్లు దుకాణంలో అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఈ డ్రగ్స్ కు బానిసలై విద్యార్థులు అమాయక ప్రజలు మత్తులో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని వారిని నమ్మిన కుటుంబాలను రోడ్డున పడుతున్నాయని ప్రజలకు విద్యార్థులకు తెలంగాణ ఆంటీ నార్కొటిక్ బ్యూరో పోలీసుల తరపున ఇలాంటి అసంఘిక కార్యకలాపాలు జరుపుకున్న వారిపై సమాచారం ఇవ్వాలని ఎస్పి తెలిపారు కేసులో అంజిరెడ్డి సాయికుమార్ గౌడ్ ను అరెస్ట్ చేశామని. ప్రభాకర్ గౌడ్ పరారిలో లో ఉండగా క్యాసరం రాజేష్ ఇప్పటికే అరెస్టయి జైల్లో ఉన్నాడని ఎస్పీ పేర్కొన్నారు తెలంగాణ ఆంటీ నార్కొట్ బ్యూరో డీఎస్పీ శ్రీధర్ ఇన్స్పెక్టర్ సంతోష్ పటాన్చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి జిన్నారం సీఐ సుధీర్ కుమార్ ఎస్సై లు మహేశ్వర్ రెడ్డి విజయ్ రావ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బయన్న గూడ గ్రామం పక్కన ఉన్న డంపింగ్ వేరేచోట మార్చండి



శంకర్ పల్లి - వాస్తవ తెలంగాణ న్యూస్ : శంకర్ పల్లి మండలం మహాలింగాపురం అనుబంధ గ్రామైన బయన్నగూడ గ్రామం పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని పిఎసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి బయన్నగూడ గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అతి సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, చెత్త చెదరని తగలబెట్టడంతో పొగతో గ్రామం మొత్తం నిండిపోయి తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గండు రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# డా. కొల్లూరి చిన్నా కు మరో అరుదైన గౌరవం పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డ్స్ కు ఎంపిక

వాస్తవ తెలంగాణ :(పెడన) పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం దక్కింది. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులకు నిర్వాహకులు డా కొల్లూరిని ఎంపిక చేశారు. ఈ అవార్డులను గురువారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులను డా. కొల్లూరి చిన్నా అందుకోనున్నారు. ఒకే వేదికపై రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులు డా. కొల్లూరి చిన్నా అందుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం, పెడన మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి, శ్రీ వాసవి క్లబ్, వాసవి సేవాదళ్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డా కొల్లూరి చిన్నా ను అభినందించారు.



# బాలసదను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని బాలసాధనను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం పరిశీలించారు. చిన్నపిల్లలకు అందిస్తున్న సేవలపై ఎక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు తల్లిలాగా కేవలం అందించాలని ఆయనకు సూచించారు. అక్కడే ఉన్న అనాథ పిల్లలతో మాట్లాడి ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనాథ పిల్లలకు మంచి బుద్ధులు మంచి విద్యాబోధన అందించాలని ఉద్దేశంతో సంగారెడ్డిలో బాలసాధాను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# వై ఎస్ జగన్ తోనే నా ప్రయాణం - రౌతుల

వాస్తవ తెలంగాణ :(పెడన)ఇటీవల జనసేన పార్టీలో చేరుతాననే వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు ఏంపీ బాలసౌరి గారిని మర్యాదపూర్వకంగానే కలిశాననిపార్టీ మారే ఆలోచన లేదన్నారు ఏంపీ బాలసౌరి కి వై ఎస్ కి పీ శ్రేణుల మద్దతు కూడా ఉండడంతోనే అంత భారీ మెజారిటీ ఆయనకు వచ్చిందన్నారుగతంలో లో ఉన్న పరిచయాలకారణంగానే బందరు పార్లమెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని కోరుతూ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసాను అన్నారుపేదలకు మేలుచెసిన జగన్ గారితోనే తను ఉంటానని అదర్ వైస్ రాజకీయాల్లోనే ఉండను అని ఆయన అన్నారుపెడన గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గాఇకపై కొనసాగానని ఆ బాధ్యతల నుండి తప్పుకున్నానని ఆయన చెప్పారు

# జహీరాబాద్ లో రాధా గోవింద రథ యాత్ర..!





జహీరాబాద్ వాస్తవ తెలంగాణ : జహీరాబాద్ పట్టణంలో ఈ నెల 23న రాధా గోవింద రథ యాత్ర నిర్వహించనున్నట్టు నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని చత్రపతి శివాజీ మహారాజ్ ప్రధాన కూడలి వద్ద నుండి షట్కర్ ఫంక్షనాల్ ప్రాంగణం వరకు భారీగా రథయాత్ర చేపట్టనున్నారు. ఈపాన్యూసత ఐదు రోజులుగా పట్టణంలోని వివిధ కాలనీలో రథయాత్రను చేపట్టి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 23 న సాయంత్రం 4:30 గంటలకు చేపట్టనున్న మహా రథయాత్ర కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి యాత్రను విజయవంతం చేయాలని నిర్వాహక భక్తులు కోరారు.హస్తందీ హామీల పార్టీ..! అమలు చేసే ఆదుకునేది భాజపా పార్టీ..!

: అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్

జహీరాబాద్ - వాస్తవ తెలంగాణ , : హామీలు ఇవ్వడం ఆ తరువాత కాలయాపన చేయడం, రైతులను మోసగించడం కేవలం హస్తం పార్టీకే చెల్లుతుందని జహీరాబాద్ భాజపా నియోజకవర్గపు సమన్వయకర్త జగన్నాథ్ అన్నారు. మంగళవారం రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 17వ విడతలో భాగంగా దేశంలోని అర్హులైన అన్నదాతలు అందరికీ రూ:2 వేల చొప్పున రైతుల ఖాతాలో ఇచ్చిన హామీని అమలు చేసిన ప్రభుత్వం భాజాపాదే అన్నారు. కిసాన్ సమ్మాన్ నిధిలో భాగంగా 9.26 కోట్ల రైతులకు గాను 20 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన 6 నెలలుగా కొన సాగుతున్న ఇంతవరకు రైతుబంధు, రైతు రుణమాఫీ వంటి పథకాల హామీలను అమలు చేయక పోవడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా అంబేడ్కర్ పూలే సేవా సమితి

## ఖేడ్ మండల అధ్యక్షులు అఖిల్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో అంబేద్కర్ పూలే సేవ సమితి అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ , డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు ల ఆధ్వర్యంలో ఖేఢ్ అధ్యక్షులు అఖిల్ జన్మ దిన వేడుకలో ముఖ్య అతిథిగా అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, జిల్లా ప్రధాన కార్యదర్శి పండరి పాల్గొన్నారు .అనంతరం అఖిల్ కు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించడం జరిగింది. అనంతరం అఖిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిప్తి, ఖేఢ్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు,నాగల్గిద్ద మండల ప్రధాన కార్యదర్శి, నాగల్గిద్ద మండల వైస్ ప్రెసిడెంట్ ధనరాజ్,మానూర్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, నిజాంపేట్ మండల అధ్యక్షులు విజయ ఆధ్వర్యంలో ఖేఢ్ మండల అధ్యక్షులు అఖిల్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం వారికి మాట్లాడుతూ... నా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవీఎంలపై వైఎస్ జగన్ సందేహాలు.. విరుచుకుపడ్డ టీడీపీ నేతలు



అమరావతి - వాస్తవ తెలంగాణ : ఈవీఎంలపై ఇప్పుడు దేశవ్యాప్తంగా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు వీటిపై సందేహాలు వెలిబుచ్చుతున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ అధినేత ఈవీఎంలపై వైఎస్ జగన్ సందేహాలు.. విరుచుకుపడ్డ టీడీపీ నేతలుఈవీఎంలపై ఇప్పుడు దేశవ్యాప్తంగా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు వీటిపై సందేహాలు వెలిబుచ్చుతున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఈవీఎంల బదులు బ్యాలెట్ పేపర్‌నే వాడాలని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ బ్యాలెట్‌నే వాడుతున్నారని తెలిపారు. భారత్‌లోనూ బ్యాలెట్ పేపర్‌నే వాడాలని సూచించారు. న్యాయం జరగడం ఒక్కటే ముఖ్యం కాదని.. అది జరిగినట్టు కూడా కనిపించాలని అన్నారు. అలాగే ప్రజాస్వామ్యం గెలవడంతో పాటు నిస్సందేహంగా గెలిచినట్టు కనిపించాలని అన్నారు. ఈ మేరకు వైఎస్ జగన్ ట్విట్టర్ (ఎక్స్)లో ఒక పోస్టు చేశారు.ఈవీఎంలపై వైఎస్ జగన్ అనుమానాలపై టీడీపీ నేత బుద్దా వెంకన్న స్పందించారు. ఆయనకు ఒక సవాలు విసిరారు. దమ్ముంటే పులివెందులలో రాజీనామా చేయాలని అన్నారు. అప్పుడు బ్యాలెట్ పేపర్ విధానంలో మళ్లీ ఎన్నికలకు వెళదామని సూచించారు. అప్పుడు మొన్న వచ్చిన మెజారిటీ అయిన జగన్‌కు వస్తుందా? లేదా అని సవాలు విసిరారు. అసలు జగన్ గెలుస్తారో లేదో చూద్దామని అన్నారు. గత ఎన్నికల్లో జగన్‌కు 151 సీట్లు వస్తే అది విజయం.. అదే మాకు 164 సీట్లు వస్తే ఈవీఎంలపై మాట్లాడతారా అని మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ చిలక జోస్యం చెప్పడం మానుకోవాలని విమర్శించారు.జగన్ ఇంకా షాక్ నుంచి తేరుకోలేదని టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఏపీ ఎలన్ మస్క్‌లా జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా అని విమర్శించారు. 2019లో జగన్ గెలిచినప్పుడు ఈవీఎంలపై ఏం మాట్లాడారో జగన్ గుర్తు చేసుకోవాలన్నారు. పరనింద, ఆత్మస్తుతి మాని ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

# నేడు గాంధీభవన్ లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి:

## ఆకారపు అరుణ్ కుమార్ పటేల్



ఉప్పల్, జూన్ 18 (వాస్తవ తెలంగాణ ):యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం ఈనెల 19 తేదీ బుధవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఉదయం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ తెలిపారు. రక్త దాన కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తప్పకుండా గాంధీ భవన్ కు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ కోతలను నిరసిస్తూ సబ్ స్టేషన్ ముట్టడించిన గ్రామస్తులు



ఆదిలాబాద్ - వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలనునిరిస్తూ ప్రజలు ఆందోళన బాటప దుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాలు అంధకారంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగులోవిద్యుత్ కోతలు నిరసిస్తూ గ్రామస్తులు సబ్ స్టేషన్ కార్యాలయాన్నిముట్టడించారు. కరెంటు కోతలు ఎందుకు విధిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. రాత్రి సమయంలో ఎక్కువగా కరెంటు లేకపోవడంతో తాము ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నామని, గతంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. కాగా, పైనుంచి విద్యుత్ సరఫరా జరగడం లేదని అధికారులు గ్రామస్తులకు సూచించారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850